తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
18 అక్టోబర్ 2024
పేజీలు : 08
Follow :

# తమ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్లగొండ బ్యూరో,అక్టోబర్17,(జనం సాక్షి)**
తమ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.గ్రామీణ క్రీడాకారులలో క్రీడల పట్ల అవగాహన కల్పించి,క్రీడలను పెంపొందించేందుకు ఉద్దేశించి చేపట్టిన సీఎం కప్పు క్రీడలలో భాగంగా నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ గురువారం నల్గొండ జిల్లా కేంద్రానికి చేరుకోగా, మంత్రి క్లాక్ టవర్ వద్ద టార్చ్ ర్యాలీ జ్యోతిని అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడల వల్ల




శారీరక సామర్థ్యం తో పాటు, మానసిక సామర్థ్యం పెరుగుతుందని, ప్రత్యేకించి విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడలలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు ఉంచేందుకు ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నదని,ఇందులో భాగంగా వివిధ రకాల క్రీడలలో పథకాలు పొందిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలతో పాటు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం క్రీడా కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని టార్చ్ ర్యాలీని అందుకున్నారు.జిల్లా ఇన్చార్జి క్రీడలు అభివృద్ధి అధికారి విష్ణు గౌడ్ తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# గ్యాస్ లీకేజ్ పై చర్యలు శూన్యం..

- 15 రోజులైనా మరమ్మతులు చేయని గుత్తేదారులు
- వరదతో తేలిన గ్యాస్ పైపులు
- తీవ్ర భయాందోళనలో రైతులు
- గ్యాస్ లికేజ్ పైపులు మరమ్మతులు చేసి పూడ్చాలని రైతుల వేడుకోలు



**కోదాడ,జనంసాక్షి:**
సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామ శివారులో ఉన్న పంట పొలాల నుండి గ్యాస్ పైప్ లైన్ వేయడంతో ఇటీవల వచ్చిన భారీ వరదలకు పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో పంట పొలాల్లో ఉన్న గ్యాస్ పైపులు పైకీ తేలడంతో అత్యంత ప్రమాదకరంగా మారిందని బజార్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్యాస్ పైపులు తేలడంతో పంట పొలాల్లో కూలి పనులకు వచ్చేవాళ్లు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.జెసిబి లు,ట్రాక్టర్లు ఎవరు కూడా దగ్గరకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గుత్తేదారులు కూడా స్పందించకుండా కాలక్షేపం చేస్తున్నారని,అధికారులు స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇకనైనా లీకైన పైపులను మరమత్తులు చేసి పూడ్చాలని ఉన్నత అధికారులను కోరారు.

# మహారాష్ట్రలో అధికారం లోకి రాబోతున్నాం

- అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల పని చేయాలి
- ప్రకటించే మేనిఫెస్టోను ప్రతి ఓటర్ కు వివరించాలి
- కార్యకర్తలు కష్టపడి పని చేస్తే అధికారం మనదే
- భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి

**భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 17 ( జనంసాక్షి)**
అధికారం లోనికి రావడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సైనికుల ల పని చేయాలనిభువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బల్లార్ పూర్ గోపాల ప్యాలెస్ లో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మహారాష్ట్ర లోని చంద్రపూర్ పార్లమెంట్ పరిధిలో గల రాజురా,చంద్రపూర్, బల్లార్‌పూర్ నియోజక వర్గాల బ్లాక్ అధ్యక్షులు,ఆఫీస్ బేరర్లు, అన్ని విభాగాలు , సెల్‌ల ఆఫీస్ బేరర్లు ,బూత్ ప్రతినిధుల తో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా చంద్రపూర్ జిల్లా ఎన్నికల పరిశీలకులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ చామల మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. త్వరలో ప్రకటించే మేనిఫెస్టో ను ప్రతి ఓటర్ కు వివరించాలని కోరారు. పార్టీ అధికారంలోకి రావాలంటే బూత్ లెవల్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని



సూచించారు. కార్యకర్తల బలంతోనే తెలంగాణలో, కర్ణాటక లో కాంగ్రెస్ విజయం సాధించిందని మహారాష్ట్రలో ను అధికారంలోకి రాబోతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో చంద్రాపూర్ ఎంపీ ప్రతిభా ధనోర్కర్,స్థానిక ఎమ్మెల్యే సుభాష్ ధోటే, కోఆర్డినేటర్ వినోద్ దత్తాత్రే చంద్రపూర్ జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి జీవిత చరిత్ర స్ఫూర్తితో నేటితరం సాగాలి

## కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి : కలెక్టర్ హనుమంత్ కె జండేగా

**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 17 (జనంసాక్షి):**
అది కవి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా నేటి తరం స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కలెక్టర్ హనుమంతు కే. జండగే సూచించారు.గురువారం కలెక్టరేట్ లో మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టరు బెన్ షాలోమ్ మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణం చదివినప్పుడల్లా అందరికి ఆదికవి వాల్మీకి గుర్తుకు వస్తారన్నారు. ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శకావ్యం రామాయణమని అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు.రామాయణం లో



మానవ విలువలు గురించి, మనిషి ఎలా ఉండాలో తెలియచేసిన వాల్మీకి అందరికి స్ఫూర్తి దాయాకమని, వారి స్ఫూర్తి తో నేటితరం ముందుకు వెళ్లాలని అన్నారు.ప్రతీ రోజు మనం చేసే పనుల్లో మంచి, చెడును గ్రహించి మానవత దృక్పథం కలిగి ఉండాలని,అలాగే చేసే ప్రతీ పనిని అంకితభావంతో చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి యాదయ్య , కలెక్టరెట్ ఏఓ జగన్ మోహన్ ప్రసాద్ , వాల్మీకి బోయ కమ్యూనిటీ జిల్లా ప్రెసిడెంట్ రాజయ్య,కమ్యూనిటీ సభ్యులు, వివిధ శాఖలకి చెందిన అధికారులు ,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

**పాల్వంచ, అక్టోబర్ 17 (జనంసాక్షి) :**
ఈనెల 28న పలు డిమాండ్‌ల సాధనకై నిర్వహించతలపెట్టిన ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బోనోత్ ఊక్లా, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రామ్‌మూర్తిలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అల్లూరి సెంటర్‌లో జరిగిన ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతాంగం పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు మద్దతు ధరలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలకవర్గాలు ఇచ్చినటువంటి, హామీలు, ఏవైతే ఉన్నాయో వాటి అమలుకై అక్టోబర్ 15 నుంచి 27 వరకు మండల డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని, 28వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రదర్శన, ధర్నా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. రైతు కూలీల తరపున వారి హక్కులు ఏవైతే ఉన్నాయో వాటికోసం, రైతు కూలీ సంఘం ఏఐ కేఎంఎస్




ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టే కార్యక్రమంలో ప్రజలు, రైతుకూలీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, మలుగూరి సుగుణ, వీరమల్ల ఉమ, కృష్ణ, భూక్యా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# 23న పట్టుబడిన 8 ట్రక్కుల ఇసుక వేలంపాట

**పాల్వంచ, అక్టోబర్ 17 (జనంసాక్షి) :**
ఈనెల 23న స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలో పట్టుబడిన 8 ట్రక్కుల ఇసుకను వేలంపాట నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో వివిధ ప్రదేశాలలో అక్రమంగా నిల్వఉంచిన, ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా పోలీస్‌శాఖ సీజ్ చేసిన 8ట్రక్కులు అనగా 144 క్యూబిక్ మీటర్‌ల ఇసుకను 23వ తేదీ ఉదయం 11గంటలకు నిబంధనల ప్రకారం బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గల వారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు.



# చెరువులలో చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 17 (జనం సాక్షి)**
జిల్లాలోని వలిగొండ ,బీబీనగర్ చెరువులో చేప పిల్లలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వదిలారు.కార్యక్రమానికి మత్స్యశాఖ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ,మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అవేశ్, డిసిసి ప్రధాన కార్యదర్శి నుచ్చ నాగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మికి మహర్షి జయంతి ఉత్సవాలు

పాల్వంచ, అక్టోబర్ 17 (జనంసాక్షి) :
మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను కెటిపిఎస్ 5,6 దశలలో గురువారం ఘనంగా నిర్వహించారు. చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలలో వాల్మీకి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాల్మీకి జీవితాన్ని గమనించినట్లైతే ఒక సామాన్య వ్యక్తి కటోర దీక్ష, ఏకాగ్రతలతో సాధన చేస్తే ఒక మహర్షిగా ఎలా పరిణతి చెంద గలడో వివరించారు. ఆనాటి నుండి ఈ నాటి వరకు ఆదర్శప్రాయం, అనుసరణీయం అయిన శ్రీరాముని చరిత్రను రామాయణంగా ఒక గొప్ప కావ్యాన్ని రచించిన వాల్మీకి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇలు వి వెంకటేశ్వర్లు, జివి ధర్మారావు, పి కృష్ణ, మోక్షవీర్, రామారావు, కిరణ్, యడ్ల శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సిహెచ్‌సిలో వైద్యుల, సిబ్బంది కొరత తీర్చాలి




**పాల్వంచ, అక్టోబర్ 17 (జనంసాక్షి) :**
పాల్వంచ పట్టణ పరిధిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు వైద్యుల, సిబ్బంది కొరత తీర్చాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ ఎక్సరే మిషన్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగి ఎముకల సమస్య వస్తే ప్రైవేట్‌లో పరీక్షలు చేపించుకునే ఆర్థిక స్థోమత లేక ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోజుకు 600 మందికి పైగా అవుట్ పేషెంట్లు వచ్చే ఆసుపత్రికి కేవలం 50 బెడ్లు మాత్రమే ఉండటం వల్ల భద్రాచలం, కొత్తగూడెం లకు పంపాల్సి వస్తుందని, ఫ్రీజర్ బాక్స్ ల సదుపాయం కల్పించాలని, అంబులెన్స్ సదుపాయం లేకపోవడంతో అత్యవసర సేవలకు ఆసుపత్రికి రావాలన్నా, ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళాలన్న నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించి చేతులు దులుపుకోకుండా సరిపడా సిబ్బందిని నియమించాలని, మందుల కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వైద్యుల, సిబ్బంది కొరతను తీర్చి అంబులెన్స్ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, టంగు శ్రీనివాస్, కటికల రంజిత్, నాగరాజు, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సిన సేవాలాల్ నాయకులు

పాల్వంచ, అక్టోబర్ 17 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్‌ను సేవాలాల్ రాష్ట్ర విద్యార్థి ఉపాధ్యక్షుడు నగేష్, సేవాలాల్ రైతు సేన జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్‌లు గురువారం హైదరాబాద్‌లోని కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 2020 నుండి 2022 వరకూ అప్లై చేసుకున్న ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ మంజూరి చేయాలని చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ త్వరలో ఈ ప్రక్రియ మొదలౌతుందని అన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇతర పార్టీలను విస్మరించడం సరికాదు



పాల్వంచ, అక్టోబర్ 17 (జనంసాక్షి) :
ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికార పార్టీ వారి నాయకులతోనే కమిటీలు వేయడం ఇతర పార్టీలను విస్మరించడం మంచిది కాదని అది కాంగ్రెస్ పార్టీ కమిటీ గా మార్చుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సోమా వినోద పేర్కొన్నారు. గురువారం రెడ్డిగూడెంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని పార్టీలని కలుపుకొని పోతానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి నేడు వారి పార్టీకి పట్టం కట్టడం మంచిది కాదు అని వారన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజలందరికీ ఇవ్వకపోవడం వలన టిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చారని ఆ విశ్వాసం మర్చిపోయి కాంగ్రెస్ కూడా ఈరోజు కాంగ్రెస్ నాయకులకి కమిటీలు వేసుకొని ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని గ్రామపంచాయతీకి ఐదు ఇస్తాం పది ఇస్తామని ఆంక్షలు విధిస్తే చూస్తూ ఊరుకునేది లేదని వారన్నారు. తక్షణమే ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఎలాంటి తారతమ్యమైన బేధాలు చూడొద్దని అన్నారు. ఈ సమావేశంలో ప్రమీల, మల్లమ్మ, రజిత, ఎల్లమ్మ,ఉప్పమ్మ, అశోక్ రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.



# వాల్మీకి జయంతి వేడుకలు

బూర్గంపహాడ్ అక్టోబర్ 17 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం లో మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్ శర్మ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సప్తఋషుల బోధనలతో రామాయణ గ్రంథాన్ని లిఖించారన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహాపురుషులవుతారనే దానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్ బాబు, యూడీసీ రఘుకుమార్, శ్రీనివాస్, వంశీకృష్ణ, టైపిస్ట్ మాధవి, విద్యాశాఖ, ఉపాధిహామీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# వసుధ ఫౌండేషన్ చేయూత..

## ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు చెక్కులు అందజేత



భద్రాచలం,అక్టోబర్ 17 (జనం సాక్షి):
పట్టణంలోని భూపతి రావు కాలనీకి చెందిన ఇమ్మడి సతీష్ కుమారుడు, సంతోష్ (16) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల కాలంలో కంటి సంబంధిత వ్యాధితో సంతోష్ బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరాజు గురువారం ఎమ్మెల్యే వెంకటరావు చేతుల మీదగా 10 వేల రూపాయల చెక్కుని అందజేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన పోలిశెట్టి సురేష్ అనే మరొక వ్యక్తి పూర్తిగా కంటి చూపు కోల్పోవడంతో వసుధ ఫౌండేషన్ సంస్థ 10 వేల రూపాయల చెక్కుని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామ రాజుకి, ఉమ్మడి ఖమ్మం జిల్లా వసుధ ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాసరాజుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి, అక్టోబర్ 17 (జనం సాక్షి )
తుంగపాడు గ్రామానికి చెందిన బైరమోని లక్ష్మయ్య గారు నిన్న సాయంత్రం 4 గంటలకు తుది శ్వాస విడిచారని తెలుసుకున్న వెంటనే వారి కుటుంబాని పరామర్శించి 10000 రుపాయాల ఆర్థిక సాయం లిమాజీ సర్పంచ్ నేతళ్ళ కొండల్ యాదవ్‌లి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండిగ అలివేలు నర్సింహా యాదవ్, మాజీ %వీూజ% కొమ్ము వెంకటయ్య,దండిగ కృష్ణయ్య, మాజీ చైర్మన్ పుల్కరం యాదయ్య, పాపయ్య, చిరణ్,నేతళ్ళ లింగయ్య,శంకర్ ,కసిరెడ్డి రఘు,నరేష్,నీల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరో ఏడుగురికి గాయాలు

కల్లూరు అక్టోబర్ 17(జనం సాక్షి)
మండలపరిధిలో ని పేరువంచ గ్రామం ఎన్టీఆర్ కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచాల చిన్న నరసయ్య వృద్ధుడు ఒకరు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కృష్ణాజిల్లా తిరువూరు నుండి కల్లూరు వైపు వస్తున్న కారు పేరు వంచ పంచాయతీ శివారు ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఎన్టీఆర్ కాలనీ నుంచి పేరువంచ గ్రామానికి ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై పలువురు రాత్రి సమయంలో నడుచుకుంటూ వస్తుండగా బుధవారం రాత్రి వెనక నుంచి కారు బలంగా ఢీకొనడంతో పాదచారులు గాల్లో ఎగురుపడ్డారు. పాదచారులను ఢీకొన్న కారు ముందుకు వెళ్లి చెట్టును తీసుకొని నిలిచిపోయింది. ఈ ఘటనలో మంచాల చిన్న నరసయ్య, మంచాల నరసమ్మ తీవ్రంగా గాయపడగా, కోట పెద్ద వెంకటేష్ ,కోటా విశ్వనాథం, కోట కమలమ్మ ,కోట నగేష్ ,వాసం వీరయ్య తదితరులు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికులు స్పందించి కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన మంచాల చిన్న నరసయ్య, మంచాల నరసమ్మను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంచాల చిన్న నరసయ్య అనే వృద్ధుడు ఖమ్మంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో మహిళ మంచాల నరసమ్మకు తలకు బలమైన గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎస్ కే షాకీర్, కేస్ నమోదు చేసి చిన్న నరసయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ఆసుపత్రి తరలించారు. కేస్ దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

**పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్** కల్లూరు మండల పరిధిలోని పేరు వంచ గ్రామ సమీపాన బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచాల చిన్న నరసయ్య మృతి చెందిన సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం పేరువంచ గ్రామం చేరుకొని చిన్న



నరసయ్య భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అదేవిధంగా స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డ పలువురిని వారి నివాస గృహాలకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ఏఎంసీ చైర్మన్ భాగం నీ రజాదేవి, పసుమర్తి చందర్రావు ,ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్, కీసరమోహన్ రెడ్డి, పరిమి భరత్, మధుసూదన్ రెడ్డి,జోనబోయిన గోపాలరావు, కోనూరు పుల్లయ్య, కిరణ్ తదితరులు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు .

# ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు- సిపిఎం పార్టీ

బూర్గంపహాడ్ అక్టోబర్ 17 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎంబి నర్సారెడ్డి పాల్గొని ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 21న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని బూర్గంపహాడ్ మండలం నుండి వందలాది మంది మహిళలు కదిలి రావాలన్నారు.కొత్తగూడెం పట్టణంలో 21, 22, 23న జరుగుతున్న మహాసభలో సామాజిక రంగాల్లో మహిళల సమానత కోసం ఐద్వా కృషి చేస్తుందని, ధరలు పెరుగుదల, నిరుద్యోగం, మద్యపాన నియంత్రణ తదితర సమస్యలపై పోరాడుతుందని, మహిళా సంఘాలు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలుకు ఉద్యమిస్తున్నదని, రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు మహిళలను సిద్ధం చేయుటకు రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, భద్రాచలం టౌన్ కమిటీ సభ్యులు బందారు శరత్బాబు, పాపినేని సరోజన, ఎస్ కె అబిదా, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లు పట్టివేత

ఆళ్లపల్లి అక్టోబర్ 17( జనంసాక్షి)
అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లు ఎస్సై రతీష్ గురువారం పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలు చెక్ చేస్తున్న సమయంలో సకినాల సురేష్ తన ద్విచక్ర వాహనంపై అక్రమంగా గుట్కా ప్యాకెట్లు తరలిస్తుండడంతో పట్టుబడ్డాడు. వాటి విలువ రూ.12000 ఉంటాయని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.



# 84 వ కొమరం భీం వర్ధంతి నివాళు లర్పించిన ఆదివాసి నేతలు..

ఇల్లందు,అక్టోబరు18(జనంసాక్షి):
కొమరం భీం 84 వ వర్ధంతి ఈ రోజు ఒడ్డుగూడెం గ్రామంలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని ప్రజలు, సంఘాలు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం ఘనంగా విజయవంతం అయినందుకు తుడుం దెబ్బ నాయకులు ముక్తి రాజు రాష్ట్ర కో - కన్వీనర్. పొదెం రాంమూర్తి. తాటి మధు. తాటి రామారావు. మోకాళ్ళ సతీష్. ముక్తి కోటేశ్వరరావు. పుల్సం భద్రం. గుమ్మడి రామ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.



# గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్స్, కుర్చీలు వితరణ

భద్రాచ లం అక్టోబర్ 17 (జనం సాక్షి)



పట్టణంలోని స్థానిక గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్లు, కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని లైబ్రరియన్ జానీ, కెమిస్ట్రీ రిగ్గిస్ట్ జిల్లా కార్యదర్శి పరిమి సోమశేఖర్ కి తెలియజేయగా.. జీవన్ హాస్పటల్ నిర్వాహకులు చల్లగుల్ల నాగేశ్వరరావు, రెండు సీలింగ్ ఫ్యాన్లు, రెండు స్టడీ చైర్స్ ను గురువారం ఔషధ తనిఖీ అధికారి సిహెచ్ సంపత్ కుమార్ సమక్షంలో గ్రంథాలయానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రగ్గిస్ట్ %ఆ% కెమిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పరిమి సోమశేఖర్, భద్రాచలం అధ్యక్షులు రేపాక కేశవ్, పట్టణ కెమిస్టు పాల్గొన్నారు.

# విద్యార్థిని కొట్టిన ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి

**మైనర్ విద్యార్థిని విచక్షణా రహితంగా కొట్టిన ప్రిన్సిపాల్**

**బాలల హక్కులను కాపాడాలి**

**బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్**






**భువనగిరి కలెక్టరేట్,అక్టోబర్ 17(జనంసాక్షి):** మైనర్ విద్యార్థి శివకుమార్ ను విచక్షణా రహితంగా చితకబాదిన సిద్ధార్థ ఐటిఐ ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలో డీజిల్ మెకానిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పొన్నెబోయిన శివ కుమార్ (17) ను, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి విచక్షణా రహితంగా కొట్టడం దారుణం అన్నారు. గురువారం ఐటిఐలో బాధిత విద్యార్థి శివ కుమార్ ను కొడారి వెంకటేష్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మైనర్ విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ అరాచకాలు, ఆగడాలు ఎక్కువయ్యాయని, బూతు మాటలతో తిడుతూ విద్యార్థులను మా నసికంగా, శారీరకంగా హింసిస్తున్నా దని ఆయన ఆరోపించారు. ఐటిఐ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంటే డబ్బులు వసూలు చేయడం , వార్షిక పరీక్షలు రాయడానికి డబ్బులు, చివరకు పాసైన తరువాత సర్టిఫికెట్ లు తీసుకోవడానికి కూడా ప్రిన్సిపాల్ డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థి గత వారం రోజు లుగా కామెర్లతో అనారోగ్యంతో బాధపడు తున్నా, కనీసం మానవత్వం లేని ప్రిన్సిపాల్ కోపంతో కర్ర తో ఇష్టానుసారంగా శరీరం పై వాతలు వచ్చే విధంగా బాధడం బాలల హక్కుల ఉల్లంఘన గా మేము పరిగణిస్తున్నాం అన్నారు. మూడు మాసాల క్రితమే ఐటిఐ లో చేరిన విద్యార్థి పదవ తరగతి మెమో తెమ్మని చెప్పినా, తే లేదనే కోపంతో, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి అగ్రకుల అహంకారం తో, దొర పోకడలతో, నియంతృత్వ దోరణులతో విద్యార్థుల పట్ల, తల్లిదండ్రుల పట్ల అమర్యాద పూర్వకంగా కరంగా ప్రవర్తిస్తున్నాడని వివరించారు. మైనర్ విద్యార్థి శివ కుమార్‌ను బూతు మాటలతో మానసి కంగా హింసించడమే కాకుండా, శారీరకంగా గాయపరచిన ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అతన్ని బాలల హక్కుల చట్టం ప్రకారం శిక్షించాలని కొడారి డిమాండ్ చేశారు.



# కళ్యాణం కమనీయం.. శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం..

**కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న గుత్తా సుఖేందర్ రెడ్డి,వేముల వీరేశం**

**భక్తజనసంద్రంతో నిండిపోయిన ఆలయ ప్రాంగణాలు**

**చిట్యాల అక్టోబర్ 17 (జనం సాక్షి)**

చిట్యాల మండలము వట్టిమర్తి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది స్వామివారి కల్యాణము భక్తుల స్వామివారి నామస్వరనతో భాజా భజంత్రీలతో ఆలయ ప్రధాన అర్చకులు భీష్మాచార్యుల అర్చకతత్వంలో అంగరంగ వైభవంగా జరిగింది కళ్యాణ మహోత్సవానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొనడం జరిగింది. కళ్యాణం అనంతరం అన్న ప్రసాదన్న వితరణ నిర్వహించడం జరిగింది అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఇరువురు నేతలు స్వతహాగా వడ్డించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మనసు అహ్లాదకరంగా ఉంటుందన్నారు వేణుగోపాలస్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు ప్రతి సంవత్సరము వేణుగోపాలస్వామి ఆలయానికి వస్తానని పంటలు సమృద్ధిగా పండి రైతన్నలు ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,ఆలయ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణ,మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి,వనమా వెంకటేశ్వర్లు,బట్టు ఐలేష్, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఎంజీ యూనివర్సిటీ అనుబంధ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘం జనరల్ సెక్రెటరీ మైలారిశెట్టి సైదారావు, సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు తీకుళ్ల శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్ నాలుగోవ రోజుకు చేరుకుంది.గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సకాలంలో రాకపోవడంతో కళాశాలల నిర్వహణ భారంగా మారిందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని అన్నారు.కళాశాల భవనాల అద్దెలు, అధ్యాపకులు, సిబ్బంది వేతనాలు, కరెంట్ బిల్లులు చెల్లించలేని స్థితిలో ఉన్నా మన్నారు. కళాశాలల నిర్వహణకు, అధ్యాపకుల వేతనాలకు అప్పులు తెచ్చి తీర్చలేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల యాజ మాన్యం, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు

**పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలి**

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

**పోలీస్ ప్రతిభ తెలిపే లఘుచిత్రాలు ఫోటోలపై పోటీ**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే జరుపుకుంటున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఈనెల 21 నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యువత, విద్యార్థులు భాగమై అమర పోలీసులకు నివాళి ఘటించాలన్నారు. పోలీస్ విధులు, టెక్నాలజీ ఉపయోగంపై పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తామని, అత్యవసర సమయంలో బాధితులకు అందించడానికి రక్తదాన శిబిరం నిర్వహించి రక్త సేకరణ, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అమర పోలిసులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలి, సైకిల్ ర్యాలీ, పోలీసు ప్రతిభ తెలిపే లఘు చిత్రాల పోటీలు, ఫోటోగ్రఫీ పోటీలు ఉంటాయని అన్నారు.సినిమా థియేటర్స్ నందు పోలీస్ ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉంటాయని చెప్పారు. మొదటి విభాగంలో ఇంటర్ సెకండియర్ విద్యార్థుల వరకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశంపై, రెండోవ విభాగంలో డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశాలపై వ్యాస రచన పోటీలు ఉంటాయన్నారు.ఈ వ్యాస రచన పోటీలో పాల్గొనాలని కోరారు.పోలీసు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తక్కువ విడిది గల షార్ట్ ఫిల్మ్, రీసెంట్ ఫొటోలు, ఆర్టికల్ లపై పోటీలు నిర్వహిస్తామన్నారు.ఆసక్తి గల వారు వారి వద్ద ఉన్న షార్ట్ ఫిలిమ్స్, పోలీస్ ప్రతిభ తెలిపే రీసెంట్ ఫొటోస్, న్యూస్ ఆర్టికల్స్ ను జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు ప్రజల సంబంధాల అధికారికి ఈ నెల 27 లోగా అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7013923377లో సంప్రదించవచ్చని తెలిపారు.పోలీస్ సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయని తెలిపారు.

# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్**



**రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):**

అక్టోబర్ 25,26 తేదీల్లో హైదరాబాద్ లో జరిగే వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఎన్.పి.అర్.డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. గురువారం మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభ లను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి డి. సీతక్క, టివిసిసి రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ మహాసభల్లో వికలాంగులకు బస్సు సౌకర్యం కల్పించాలని వికలాంగులకు ఉపాధి అవకాశాలు బ్యాంకు ద్వారా ఎలాంటి షరతులు లేకుండా 10. లక్షల రూపాయలు రుణం కోసం, విక లాంగులకు అన్ని రకాల పరికరాలు కల్పించి నిరుద్యోగ సమస్య, రిజర్వేషన్స్ అమలు, పెన్షన్ పెంపు, స్వయం ఉపాధి, చట్టాల అమలు,ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై చర్చిస్తామని తెలిపారు. మహాసభల్లో రాష్ట్రంలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ ప్రారంభ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మండల గ్రామాల్లో నుండి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం మండల అధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి గిరికల లింగస్వామి ఉపాధ్యక్షులు నూతి నరసింహ, పరశురాం, పున్న శ్రీధర్, పుట్టల ఉదయ్, ఏటెల్లి నిస్సి తేజ, కే వెంకటేశం, చంద్రమౌళి, మోటే బీరప్ప, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ కాలుష్య ఫ్యాక్టరీతో ప్రజల ప్రాణాలకు ముప్పు తేవద్దు

● తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్



**రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** ఆదాని అంబుజా సిమెంట్ కాలుష్య ఫ్యాక్టరీకి రామన్నపేట మండల ప్రజానీకం సుముఖంగా లేరని ఎట్టి పరిస్థితుల్లో ప్రజాభిప్రాయానికి కాదని ప్రభుత్వం ముందడుగు వేయొద్దని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ రామన్నపేటలో డ్రైపోర్టు, లాజిస్టిక్ పార్కు ఏర్పాటు పేరుతో రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి వారిని మోసగించి 360 ఎకరాలు సేకరించి గుట్టుచప్పుడు కాకుండా ఇప్పుడు సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామనడం సమంజసం కాదని ఆయన అన్నారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు చుట్టుపక్కల గ్రామాల చెరువుల నీటిని తీసుకుంటామని సంస్థ తెలపడం విడ్డూరంగా ఉందని ఒకవైపు ధర్మారెడ్డి పల్లెకాలువ పూర్తిస్థాయి లో కంపెనీ సరిహద్దుల్లోకి వెళ్లిందని రామన్నపేట దిగువ మండలాలైన చిట్యాల, నార్కట్ పల్లి చెరువు లకు ధర్మారెడ్డి పల్లెకాలువ నీరు ప్రశ్నార్థకంగా మారనున్నదని సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుచేస్తే పాడిపంటలకు తీవ్రనష్టం జరిగి రైతులు నష్టపోతారని పశుగ్రాసం కూడా దొరికే జాడ ఉండదని మండలంలో వేలసంఖ్యలో వృత్తిదారులైన చేనేత పరిశ్రమకు తీవ్ర నష్టం జరుగనున్నదని ప్రజారోగ్యం పూర్తిస్థాయిలో దెబ్బతిని ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగే ఏ పరిశ్రమను సైతం అంగీకరించబోమని అయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరే రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి బోగస్ కంపెని పేరుతో భూములు సేకరించిన విషయంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి సిమెంట్ పరిశ్రమకు అనుమతులు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు.



# ఉపాధ్యాయులు ఏమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

పిఆర్ టీయు,టిఎస్ మండల అధ్యక్షులు నిరంజన్ రెడ్డి

**మాద్గులపల్లి,అక్టోబర్ 17 (జనంసాక్షి):** వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ (శాసనమండలి ) ఎన్నికల ఓటు నమోదు కార్యక్రమాన్ని పిఆర్ టీయు,టీఎస్ మాడ్గుల పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పాములపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా పిఆర్ టీయు మండల అధ్యక్షులు మద్దిరాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అర్హులై న ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదుచేసు కోవాలన్నారు. వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ (శాసనమండలి ఎన్నికల్లో పిఆర్ టీయు, టీఎస్ అభ్యర్థి పింగళి. శ్రీపాల్ రెడ్డి కి ఓటువేసి అత్యధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. నవంబర్ 6 నాటికీ అర్హులైన ఉపాధ్యా యులంద రు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ ఓటరు నమోదు కార్యక్రమంలో పాములపాడు గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు లక్ష్మారెడ్డి,పిఆర్ టీయు, టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగుబెల్లి వేణుగోపాల్ రెడ్డి, నాయకులు ఉమ్మడి కోటిరెడ్డి, వల్లపుదాస్ సతీష్, సోమని, సత్య నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిస కాకుండా ఉండాలి

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (జనంసాక్షి) :** యువత చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిస కాకుండా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీ ని ఆయన జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే తో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం నుండి భువనగిరి కోట వరకు నిర్వహించారు. సుమారు 600 మంది విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల వారి ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే ఉద్దేశంతో సి యమ్ కప్ ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ యువతలో క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమేకాకుండా, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు.. క్రీడల్లో రాణించాలని అన్నారు..సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి, జిల్లా పరిషత్ శోభారాణి, జిల్లా యువజన, క్రీడల అధికారి, కె. ధనంజనేయులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా అధికారులు జైపాల్ రెడ్డి రమణి ఇతర అధికారులు ఉమెన్ అండ్ వెల్ఫేర్ అధికారులు హేమలత నికిత పుష్ప భార్గవి, పర్వతారోహిని అన్విత రెడ్డి వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు సీనియర్ క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**పాలకీడు (జనంసాక్షి ):** జానపహాడ్ గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించిన పాలకీడు తహసీల్దార్ కరుణాకర్.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుబ్బారావు,మాజీ జడ్పీటీసీ మోతిలాల్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింరావ్, మండల ఏపిఎం గోపి, స్వయం సహాయక సంఘం సభ్యులు,ఉమా జ్యోతి ,గ్రామ కార్యదర్శి వెంకట్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, శ్రీకాంత్, చంటి, మల్లేష్, రాంనర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రామాయణాన్ని రచించి ప్రపంచానికి చాటిన మహాకవి వాల్మీకి

● తహసిల్దార్ లాల్ బహుదూర్




**రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** రామాయణాన్ని రచించి ప్రపంచానికి చాటిన ఆది కవి వాల్మీకి మహర్షి అని తహసిల్దార్ లాల్ బహుదూర్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లాల్ బహుదూర్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కొండ శోభ, సిబ్బంది ప్రవంతి, శైలజ, పద్మ, ఉమామహేశ్వర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎడ్ల సైదులుకు ఘన నివాళులు..

**నేరేడుచర్ల( జనంసాక్షి) :** సిపిఎం పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి కామ్రేడ్ ఎడ్ల సైదులు సంతాప సభను గురువారం నేరేడుచర్ల పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు మాట్లాడుతూ కామ్రేడ్ సైదులు నేరేడుచర్ల సిపిఎం పార్టీలో, ప్రజాసంఘాలలో చురుకైన కార్యకర్తగా పనిచేశారని, నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆయన పార్టీ ఎడల విశ్వాసంతో పని చేశారని అన్నారు.పార్టీ తరఫున గ్రామపంచాయతీలో వార్డ్ మెంబర్ గా, పార్టీ శాఖ కార్యదర్శిగా, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రజలకు సేవలు అందించారన్నారు.ఆయన అకాల మరణం వారి కుటుంబానికి పార్టీకి తీరని నష్టమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భవిష్యత్తులో వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సంతాన సభకు పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను మాజీ ఎంపిటిసి ముషం నరసింహ



నాయకులు నీలా రామ్మూర్తి, మర్రి నాగేశ్వరరావు, పాతూరి శ్రీనివాస్ రావు, కట్టా మధు, అనగంటి మీనయ్య,సట్టు శ్రీను, బొల్లెపల్లి శీను, గుర్రం ఏసు, వెంకటేశ్వర్లు, ఎడవల్లి చంద్రయ్య మరియు కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా కంటి వైద్య శిబిరం



**ఆత్మకూరు యస్ (జనంసాక్షి):**
మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల భవనంలో శ్రీ కంచి కామకోటి ట్రస్టు వారి హైదరాబాద్ శంకర్ కంటి ఆస్పత్రి వారిచే పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మూడోసారి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు మండల పరిధిలో ని చుట్టు పట్టు గ్రామాల నుంచి ఈ శిబిరాని కి వచ్చి కంటి పరీక్ష లు చేయించు కున్నారు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 150మందికి కంటి పరీక్ష లు నిర్వహించగా 90 మందిని కంటి శాస్త్ర చికిత్స కు గుర్తించారు వీరికి ఉచితంగా బీపి, షుగర్ పరీక్ష లు చేసి వారి సొంత వాహనం లో తీసుకెళ్లి కంటికి శాస్త్ర చికిత్స చేసి మందులు ఇచ్చి తీసుకొస్తారని పూర్వ విద్యార్థుల ట్రస్ట్ వారు తెలిపారు శంకర్ కంటి హాస్పిటల్ వారి సేవలు అభినందనీయమని వారికి రుణపడి ఉంటామని ట్రస్ట్ వారుకృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ చేసిన వివిధ సేవా కార్యక్రమాలు :ఐఈ సంస్థ ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు (2014)పూర్తయి విజయవంతంగా కొనసాగుతుంది పూర్వ విద్యార్థుల సహకారం తో దాదాపు కోటి రూపాయల తో భవనం నిర్మించుకున్నారు ప్రతి సంవత్సరం ఘనంగా వార్షికోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుంది వార్షికోత్సవంలో ఇక్కడ జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో చదివిన ప్రతి విద్యార్థి హాజరై వారి అనుభూతులను పంచుకోవడం జరుగుతుంది అదే విధంగా ప్రతి సంవత్సరము ఈ పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షల్లోప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులుగా క్యాష్ అవార్డు ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుంది, ఈ సేవాసమితి చుట్టుపక్కల ఉన్న గ్రామాలలోకి వెళ్లి హెల్త్ క్యాంపులు నిర్వహించి,పెద్ద జబ్బులకు స్పెషలిస్టులను పిలిపించి వారికి పరీక్షలు నిర్వహించారు మూడుసార్లు నిర్వహించిన కంటి పరీక్షల్లో దాదాపు 450 మందిని పరీక్షించి 243 మందికి శాస్త్ర చికిత్సలు చేయించారు వీరిని స్పూర్తిగా తీసుకొని అన్ని సేవా సంస్థలు కృత నిశ్చయముతో ముందుకు వచ్చి మానవసేవే మాధవ సేవగా భావించి సేవ చేయాలని మేధావి వర్గం కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు కే రంగారెడ్డి, సంస్థ అధ్యక్షులు ఎస్కే సైదులు, ప్రధాన కార్యదర్శి బత్తుల దామోదర్ రెడ్డి, కోశాధికారి పోరెండ్ల సత్యం,విసవరం రాంరెడ్డి, పుప్పాల మల్లయ్య,బోళ్ళ సోమిరెడ్డి, నగిరె పర్వతాలు, గంగయ్య,సంతోష్, కిరణ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ గిరిజన మోర్చ అధ్యక్షునిగా రమావత్ యుగంధర్ నాయక్

**చింతపల్లి అక్టోబర్ 17(జనం సాక్షి)**
చింతపల్లి మండల బిజేపీ గిరిజన మోర్చా అధ్యక్షునిగా రమావత్ యుగంధర్ నాయక్ బిజేపీ మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు.. ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాల్లో తండాలలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గిరిజన తండలకు కూడా తెలియ జేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జహంగీర్ భాయ్ , బిజెపి మండల ఉపాధ్యక్షులు కుందేళ్ళ చెన్నకేశవ, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్,పున్న భీమేశ్,రామవత్ మధు, పాల్గొన్నారు.



# గౌడ లకు సేఫ్టీ మోకులు

## ప్రభుత్వ విప్

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**భువనగిరి కలెక్టరేట్, (జనంసాక్షి):**
ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గౌడ లకు ప్రమాదవశాత్తు మరణాలు సంభవించకుండా సేఫ్టీ మొకుల ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ సైదులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేవేందర్ గౌడ్ ఆలేరు ఎక్సైస్ సిఐ , సీఐలు ఎస్సై ఎక్సైజ్ సిబ్బంది పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. గౌడ లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జిల్లా. మండల నాయకులు ఆలేరు పట్టణ నాయకులు పాల్గొన్నారు

# కాలుష్య పరిశ్రమను ముక్తకంఠంతో వ్యతిరేకించాలి

## సిమెంట్ ఫ్యాక్టరీ తో ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదం

## 23న ప్రజాభిప్రాయ సేకరణకు ఇంటిల్లిపాది తరలిరావాలి

## ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పిలుపు



**రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):**
మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీతో ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదం ఏర్పడనుందని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబుజా సిమెంట్ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మన తరాలు భవిష్యత్తు తరాలు బాగుండాలంటే ఆదాని గ్రూప్ నిర్మించతల పెట్టిన అంబుజా సిమెంట్ కాలుష్య పరిశ్రమను ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. ఈనెల 23 న నిర్వహించే ప్రజా భిప్రాయ సేకరణకు ఇంటిల్లిపాదిగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. కాలుష్య సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల కరోనా కన్నా ప్రాణాంతకమైన సిల్ కోసిస్ వ్యాధితో పాటు చర్మ రోగాలు, క్యాన్సర్ ఫ్లోరోసిస్, శ్వాసకోశ, ఇతర వ్యాధులతో పాటు ఆక్సిజన్ తీసుకోలేని పరిస్థితి ఏర్పడు తుందన్నారు. పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. శబ్ద కాలుష్యంతో నిద్రలేని రాత్రులు గడపవలసి వస్తుందని హెచ్చరించారు. సిమెంట్ పరిశ్రమ వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కు ఎలాంటి లాభం లేదని 100 రెట్ల నష్టమే ఎక్కువగా ఉందని వారు తెలిపారు. మన రామన్నపేట పరిసర గ్రామాలు సుభిక్షంగా ఉండాలంటే, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రజాభిప్రాయ సేకరణలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకించి తీరాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎండి రేహాన్, ఎండి జమీరుద్దీన్ మిర్జా ఫజల్ బేగ్, ఎండి అక్రమ్,మీర్జా బషీర్ బేగ్, ఎండి నాసర్, ఎంఏ వాహెద్, మన్సూర్ అలీ, ఎస్.కె చాంద్,జానీ, మహబూబ్ అలీ ,షబ్బీర్, ఎండి అన్వర్, ఎండి ఫెరోజ్, అస్లం బేగ్, ఎండి రహీం, ఎండి తాహెర్, మిర్జా ఇనాయత్ బేగ్, మజీద్ బేగ్, అంజద్ , ఆరిఫ్ ,అబ్దుల్ మాలిక్ ,నౌషీర్, అజీమ్, కరీం, అజర్, మన్నాన్, సోహెల్, రిజ్వాన్, బాసిత్, అబ్దుల్ రహమాన్, జానీ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకుల పై దాడులా..

- అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు
- కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ,జనంసాక్షి:
అభివృద్ధిని ప్రశ్నిస్తే కావాలని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపై అధికార పార్టీ నాయకులు దాడులకు తెగబడుతున్నారని ఇది సమంజసం కాదని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గ్రామంలో జరిగిన గొడవలో భాగంగా అనంతగిరి మండలం,చనుపల్లి గ్రామానికి చెందిన వడిగా శ్రీరాంను గురువారం కలిసి పరామర్శించిరు. అనంతరం వారు మాట్లాడుతు బిఆర్ఎస్ నాయకుల పై దాడులు జరుగుతున్నా పోలీస్ అధికారులు కుడా ఏమిపట్టనట్టుగా అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. అక్కడ జరిగే పరిస్థితులు పరిశీలించకుండానే దాడి జరిగిన వ్యక్తిపైనే అక్రమంగా కేసులు పెట్టి అధికార పార్టీ వ్యక్తులను వదిలేసి కేసులు లేకుండా చోద్యం చేస్తున్న పోలీస్ వ్యవస్థపై మండి పడ్డారు. ప్రభుత్వాలు పనిచేయకపోతే దాని గురించి అడిగే హక్కు ప్రతిపక్ష పార్టీగా తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు అప్జాల్,సీనియర్ నాయకులు పందిరి వీరయ్య,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,కల్వకుంట్ల బిక్షం,మట్టపల్లి సైదులు, మొజేష్, వెంకటప్పయ్య,రామినేని పూర్ణచందరరావు,బెల్లంకొండ ఏడుకొండలు, శివ,నల్ల రామిరెడ్డి,నల్ల సైదిరెడ్డి,దాసి వెంకన్న,మాజీ సర్పంచులు గడ్డయ్య,వై. వెంకన్న,చనుపల్లి గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయమృత దేహానికి నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

## బంధులకుభోజనంసదుపాయం కల్పించిన జిపిఆర్

మాడ్గులపల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి):
వంకుడోతువిజయకుటుంబానికిఅన్నివిధాలుగాఅండగాఉండి ఆదుకుంటామనిమిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తులలక్ష్మారెడ్డిబిఎల్ఆర్అన్నారు. మాడ్గులపల్లి మండలం సీత్యాతండాకు చెందిన వంకు డోతుశ్రీనుసతీమణి వంకుడోతు విజయ గత రెండేళ్లుగా క్యాన్సరు వ్యాధితో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి గురువారం విజయ మృత దేహన్ని సందర్శించి మృత దేహం పై పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకుఅవసరమైనఆర్థికసహాయాన్నిఅందజేశారు.

**మృతురాలిబంధువులకుభోజనసదుపాయం కల్పించిన జిపిఆర్**
గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన సీత్యాతండా కు చెందిన వంకుడోతు విజయ అంత్యక్రియలకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బంధువులు, కుటుంబ సభ్యులకు అవసరమైన భోజన సౌకర్యాలను యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి–జిపిఆర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, తోపుచర్ల గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు వంకుడోతు యాదగిరి, ముకుంద,రమావత్ సైదా,అశోక్, వల్లపుదాసు అశోక్, పాస్టర్ వేముల రాము, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

**భద్రాచలం అక్టోబర్ 17 (జనంసాక్షి):**
తెలంగాణ సాయుధ పోరాట యోధులు గోండు బొబ్బిలి, కొమరం భీమ్ వర్ధంతిని భద్రాచలం ఆదివాసి సమితి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాత మార్కెట్ లో ఉన్న కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసి సమితి నాయకులు మాట్లాడుతూ కొమరం భీమ్ తన చివరి రక్తపు బొట్టు వరకు ఆదివాసీ ల హక్కులు జల్ (నీరు)–జంగల్ (అడవి)–జమీన్ (భూమి) నినాదంతో పోరాటం కొనసాగించారని, కొమరం భీమ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడ్వకేట్ పాయం రవివర్మ, పూనెం వీరభద్రం, కొండ్రు సుధారాణి, ఆదివాసీ మెడికల్ & హెల్త్ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు మడివి నెహ్రూ,భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ & యువ నాయకులు వాడే వీరా స్వామి, ఇర్పా శ్రీను, మడకం బాబు మరియు నాయకులు పాల్గొన్నారు.

## నా భర్త డ్యూటీకి వెళ్లి మూడు నెలలైనా తిరిగిరాలేదు

**పోలీసుస్టేషన్లో భార్య ఫిర్యాదు**



**ములకలపల్లి,అక్టోబర్ 17 జనంసాక్షి :**
మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన కందిమళ్ల జగదీష్ లారీ క్లీనర్ విధులు నిర్వహిస్తున్నాడు. అయితే సెప్టెంబర్ 9న డ్యూటీకి అని చెప్పి ఇంటి నుంచి వెళ్లగా నేటికి తిరిగిరాలేదని జగదీష్ భార్య రాజేశ్వరి గురువారం ములకలపల్లి పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు! 9న మణుగూరుకు చెందిన పెద్దోజు సురేష్ అనే లారీడ్రైవర్ వద్ద క్లీనర్గా పనిచేస్తున్న నా భర్త మూడు నెలలవుతున్నా ఇంటికి రాలేదని ఈ విషయాన్ని డ్రైవర్కు ఫోన్ చేసి అడగ్గా ఎప్పుడో డ్యూటీ దిగాడని చెప్పాడని, మళ్లీ లారీ యజమాని హేమంత్కు ఫోన్ చేయగా అతను సరైన సమాధానం చెప్పడంలేదని ఫిర్యాదులో పేర్కొంది. అప్పటి నుంచి భర్త గురించి బంధువులు, మిత్రుల వద్ద ఆచూకీ తీసినా ఎక్కడా కనిపించలేదని, ఎరుపురంగు కుడిచేతికి నె జగ్గు అని పచ్చబొట్టు ఉంటుందని, పోలీసులు విచారించి నా భర్త ఆచూకీ కనుగొని నాకు అప్పగించాలని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు ఎస్సై రాజశేఖర్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ కమిటీలు వారధిలా పనిచేయాలి

**కోదాడ,జనంసాక్షి:**
ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అమలులో భాగంగా ఇందిరమ్మ కమిటీలు వారధిలా పనిచేయాలని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం కోదాడ పద్మావతి రెడ్డి నివాసంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు మండలంలో అన్ని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. బలహీన వర్గాలకు పక్కా గృహాలు వచ్చేలా కమిటీలు కీలక పాత్ర పోషించాలన్నారు.లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రానున్నవన్నీ కార్మిక కర్షక పోరాటాలే

**పల్లె వెంకటరెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**

**మేళ్లచెరువు (జనం సాక్షి)**
రానన్నుకాలంలో దేశంలో కార్మిక,కర్షక పోరాటాలే ఉంటాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని రామాపురంలో పార్టీ మూడవ శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రిగా ఆయన మోడీ రైతుల,కార్మికుల యెడల అనేక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారని, రైతులకు సంబంధించి మద్దతు ధర చట్టం చేయాలను కోరుతున్న నేటికీ అమలు చేయలేదన్నారు.కార్మికులకు ఉన్న చట్టాలను రద్దుచేసి నాలుగు కోళ్ల కిందకు చట్టాలను దిగజార్చారని కార్మికుల హక్కులను కాలరస్తున్నారన్నారు.దేశంలో ఒకే మతం,ఒకే ఎన్నిక ఉండాలనే విధంగా మాట్లాడుతున్నారన్నారు.ఒకే ఎన్నిక అనే విధానం రాష్ట్రాల హక్కులను కలరాయడమే అన్నారు.మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఎం పార్టీ ఎల్లప్పుడు ఖండిస్తుందన్నారు. ఈ మహాసభలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి వట్టేపు సైదులు. హుజూర్నగర్ మండల కార్యదర్శి పి హుస్సేన్. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను. హుజూర్నగర్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి. ఎస్ ప్రకాష్. శీను. లక్ష్మయ్య. ఎల్లేష్ రావు. జానీ భాష. తదితరులు పాల్గొన్నారు.



## కీడొచ్చిందని ఊరిడిచి వన భోజనాలకు వెళ్లిన గ్రామస్తులు

**శెట్టిపాలెం గ్రామంలో వింతాచారం**



**వేములపల్లి, అక్టోబర్ 17(జనంసాక్షి):**
గతకొన్ని రోజులుగా వివిధ కారణాలతో గ్రామానికి చెందిన సుమారు 60 మంది మృత్యు వాత పడటంతో వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ ప్రజలలో అలజడి,ఆందోళనమొదలయింది.దింతోగ్రామానికికీడుదాపూరించిందని,భావించారు.గ్రామానికి పట్టిన కీడు తొలిగిపోయి మృతుల సంఖ్య తగ్గాలంటే గ్రామస్తులందరుసూర్యుడుఉదయించక ముందు ఊరువిడిచి వనభోజనాలకు తరలి వెళ్లి,సూర్యుడు అస్తమించిన తరువాత ఊరిలోకి తిరిగిరావాలనినిర్ణయించారు.అనుకున్నదేతడువుగా గురువారం గ్రామస్తులు తెల్లవార క ముందే పిల్ల, జల్లా, ముసలి, ముతక, లతో కలిసి ఊరిడిచివన భోజనాలకి తరలివెళ్లారు. వేకువజామునే గ్రామస్తులందరు వనభోజనాలకు తరలివెళ్లడంతోఊరంతా బోసిపోగా విధులన్ని నిర్మానుషంగా మారాయి. శాస్త్ర సాంకేతిక రంగాలలో విప్లవాత్మక మార్పులు సంభవించి ఘనమైన అభివృద్ధిని సాధించి అంత రిక్షంఅడుగుపెట్టిననేటిరోజులలో మిర్యాలగూడ పట్టణానికి కూతవేటు దూరంలో ఉండి విద్య, ఉపాధి రంగాలలో అగ్రస్థానంలో ఉన్నటువంటి వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో ఇప్పటికి ఇలాంటి ఆచారాలను పాటిస్తుండటం సాంబ్రామాశ్చర్యానికి గురిచేస్తుందనిపలువురు ముక్కునవేలేసుకుంటున్నారు.



## బాలల పరిరక్షణ అవగాహనా సదస్సు

**మర్రిగూడ, అక్టోబర్ 17,(జనంసాక్షి):**
బాలల పరిరక్షణ అవగాహనా సదస్సు, మర్రిగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరభీమనపల్లి నందు బాలల పరిరక్షణ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా బాల్య వివాహాలు , బాలల పై లైంగిక వేదిపులు, లింగ విపక్షాత, బాల కార్మికులు, అక్రమ దత్తాత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహనా కల్పిచడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిసి సూపర్వైసర్ యశోద మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని కోరారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. మంచిగా స్థిరపడిన అనంతరం పెళ్ళిలు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల్లోపు బాలికలు 21 సంవత్సరాల్లోపు బాలురు పెళ్లి చేసుకోకూడదు, బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు గురించి, లైంగిక వేధింపుల వలన కలిగే అనర్థాలు గురించి ఉదాహరణలతో సహా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్స్ సంజీవ్ రావ్, లచ్చిరామ్, టీచర్స్,ఐసిపిఎస్ సిబ్బంది రాము,అంగన్వాడీ టీచర్స్, ఆయాలు విద్యార్థులలు పాల్గొన్నారు.

## అద్దె భవనాలకే అంకితమైన అంగన్వాడి కేంద్రాలు..

**ఎమ్మెల్యే చొరవ చూపాలని పలువురి ఆకాంక్ష..**

**దమ్మపేట అక్టోబర్ 17 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రాలు ఎన్నో సంవత్సరాలుగా అద్దె భవనాలకి అంకిత మయ్యాయి.ప్రభుత్వాలు మారిన పసిపిల్లలకు చదువు తెలియజెప్పే, కడుపు నింపే,ఆటపాటలతో అలరించే అంగన్వాడీ కేంద్రాలపై ఎవరు దృష్టిసారించకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. అద్దె భవనాలలో సరైన సదుపాయాలు సౌకర్యాలు లేకపోవడం దీనికి తోడు ప్రభుత్వ సహకారం అందకపోవటంతో చేసేదేమీ లేక అద్దె భవనాలలోనే కొనసాగుతున్నారు.ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని అద్దె భవనాలలో గల అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి సారించి పక్క ప్రభుత్వ భవనాలను కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.గత ప్రభుత్వం మాదిరి కాక ఈ ప్రభుత్వం అయినా చిన్న పిల్లలను దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీ కేంద్రాలు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

## పి.డి.స్.యు అర్థ శతాబ్ది ఉత్సవ సభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ

**భద్రాచలం అక్టోబర్ 17 (జనంసాక్షి):**
పిడిఎస్ యు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అర్ధ శతాబ్ది ఉత్సవాలను అక్టోబర్ 21 నుండి 24 హైదరాబాద్ ఠాగూర్ ఆడిటోరియం జరుగుసభలను జయప్రదం చేయాలని కోరుతూ భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పి డి ఎస్ యు పూర్వ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ జార్జి రెడ్డి ఆధ్వర్యంలో 1972లో పిడిఎస్యు అనే సంస్థగా ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రణయ్ కుమార్ రాజేష్, పూర్వ ఖమ్మం జిల్లా నాయకులు ముసలి సతీష్, రాంబాబు,శ్రీను,ముత్యం, తోపాటు ప్రస్తుత విద్యార్థులు చంద్రశేఖర్, శివ శివాని, హిమగీతిక,చందు పాషా, తదితరులు పాల్గొన్నారు..



# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో పాత కాంగ్రెస్ వారికే అవకాశం కల్పించాలి..

## ఇతర పార్టీలో నుంచి వచ్చిన వారికి చోటు కల్పిస్తే చూస్తూ ఊరుకోం...!

### జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్

**భద్రాచలం, అక్టోబర్ 17 (జనంసాక్షి)**

గత 10 సంవత్సరాల నుండి అధికారంలో లేకపోయినా,ఎన్ని బెదిరింపులు ఎదురైన..! అధైర్య పడకుండాకష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన, నికాసైన కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులకు మాత్రమే కమిటీలో తీసుకోవాలని జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ గురువారం ఒక ప్రకటన ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. పార్టీ మారి వచ్చిన వాళ్లను కమిటీలో తీసుకున్నట్లయితే, అదే తోవలో వచ్చిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను సైతం ప్రశ్నించడానికి యూత్ కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మళ్ళీ పార్టీ మారారని నమ్మకం ఏముంది..! పదవుల కోసం పార్టీ మారే నాయకుల్ని వారి పక్కన తిరిగే "ఆ నలుగురికే" అన్ని పథకాలు, అన్ని ప్రయోజనాలు కల్పిస్తే... పదేళ్లుగా పార్టీని నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి ఏమిటి ...? అని ఆయన ప్రశ్నించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దృష్టిలో పెట్టుకొని



ఆలోచించాల్సిందిగా కోరుతున్నాం. ఇప్పటికే ఈ విషయంపై జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య ని కలిసి వివరించాం, అవసరమైతే తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కూడా వినతి పత్రం ఇచ్చి మా యొక్క సమస్యలని తెలియజేస్తాం అని జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ తెలిపారు.

# గ్రామపంచాయతీల్లో బతుకమ్మ చీరల పంపిణీ



ఇల్లందు,అక్టోబరు18(జనంసాక్షి): రేపల్లెవాడ చల్లసముద్రం ఒడ్డుగూడెం గ్రామపంచాయతీలో సెక్రటరీ. డ్వాక్రా గ్రూప్ లీడర్ల ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు పంపిణీ కార్యక్రమంలో మూడు పంచాయతీలు సెక్రెటరీ అలానే డ్వాక్రా గ్రూప్ సిసి పాల్గొన్నారు



# కోటమైసమ్మ జాతర హుండి లెక్కింపు

### గత ఏడాది కంటే స్వల్పంగా పెరిగిన ఆదాయం

కారేపల్లి, అక్టోబర్17(జనంసాక్షి):

కారేపల్లి మండల ఉసిరికాయలపల్లిలో 5 రోజుల పాటు జరిగిన శ్రీకోటమైసమ్మ తల్లి జాతర హుండీ ఆదాయాన్ని అధికారులు గురువారం లెక్కించారు. దసరా సందర్భంగా నిర్వహించిన జాతర అన్ని ఆదాయాలు కల్పుకోని రూ.7.03 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాబి రామారావు, ఆలయ ఈవో వేణుగోపాలచార్యులు తెలిపారు. ఖమ్మం దేవాదాయ ఇన్‌స్పెక్టర్ ఎం. అనిల్‌కుమార్ సమక్షంలో హుండీల లెక్కింపును చేపట్టారు. గత ఏడాది కంటే కేవలం రూ.7 వేలు అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. జాతర విజయవంతానికి కృషి చేసిన పోలీసు శాఖ, దేవాదాయశాఖ సిబ్బంది, వైద్యశాఖా, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉసిరికాయలపల్లి గ్రామస్తులు, వాలంటీర్లకు కృతజ్ఞలుతెలిపారు.

# భద్రాచలం నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కి వినతి

**భద్రాచలం, అక్టోబర్ 17 (జనం సాక్షి):**



భద్రాచలం నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు భద్రాచలం నియోజకవర్గ తెలంగాణ జన సమితి కోఆర్డినేటర్ రేపాక రామారావు గుప్తా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాదు లోని తెలంగాణ జన సమితి కార్యాలయం లో ఎమ్మెల్సీ ని కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీ తో మాట్లాడుతూ ముఖ్యంగా భద్రాచలం నియోజకవర్గం లోని చర్లలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ఏజెన్సీ లోని గిరిజన యువతకునాణ్యమైన విద్య అందుతుందని, అంతేకాకుండా వారికి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని తెలిపారు. అలాగే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపినట్లయితే భద్రాచలం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీకి వివరించారు. అదేవిధంగా భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో టాయిలెట్లను ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ క్రీడా మైదానంలో ఎన్నో క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థినీలు టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతినిత్యం కొన్ని వందల మంది వాకింగ్ చేస్తుంటారని వారు కూడా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. చర్ల మండలం లోని గుత్తి కోయలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా రెండేళ్లుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ విషయాలపై స్పందించిన ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలను వివరించి త్వరిత గతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు టీజేఎస్ నాయకులు రామారావు గుప్తా తెలిపారు.

# ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడుగా చందునాయక్

కారేపల్లి, అక్టోబర్17 (జనంసాక్షి) :



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడుగా కారేపల్లికి చెందిన భూక్య చందునాయక్ నియమితులైనారు. దీనికి సంబంధించి జిల్లా చైర్మన్ చీమ శ్రీనివాస్ నుండి చందునాయర్ గురువారం ఉత్తర్వులు అందుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన బంజారా సామాజిక వర్గానికి చెందిన చందునాయక్ కారేపల్లి మండల టీఆర్ఎస్ అధ్యక్షుడుగా పని చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ స్థాయిలో తీసుకవెళ్ళి ఉద్యమ జ్వాలను రగిలించారు. జిల్లా ఉపాధ్యక్షుడుగా నియామకమైన చందునాయక్ ను తోటి ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు అభినందించారు.

# కారేపల్లి రైల్వే స్టేషన్ సమస్యలపై ఎంపీ ఈటెలకు వినతి

కారేపల్లి, అక్టోబర్17(జనంసాక్షి) :

కారేపల్లి రైల్వే స్టేషన్ సమస్యలపై బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్‌కు రైల్వే స్టేషన్ కన్సల్టేటీవ్ సభ్యులు తురక నారాయణ వినతపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా ఏజన్సీలో అధిక ఆదాయం వస్తున్న కారేపల్లి రైల్వే స్టేషన్‌లో గతంలో అనేర రైలు ఆగేవని వాటిని పునరుద్దించాలని, రైల్వే బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, డొర్నకల్ - భద్రాచలం రోడ్ మార్గంలో రద్దు చేసిన రైళ్లు అన్నింటిని పునరుద్దించి కారేపల్లి జంక్షన్‌లో హాల్టింగ్ ఇవ్వాలని వినతిలో కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ ఈటెల కారేపల్లి రైల్వే సమస్యలను కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకవెళ్తానని హామీ ఇచ్చినట్లు తురక నారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు గొడుగు శ్రీను, జంగ వెంకటేశ్వర్లు, తాళ్లూరి సారయ్య



# పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

### ● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 17 జనం సాక్షి**

జిల్లాలో గ్రామపంచాయతీ స్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ పరిధిలోకి వచ్చిన వాటిలో రోజుకు కనీసం 10 దరఖాస్తులు పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూమి,కోర్టు కేసులు, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉందా? అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని,క్షేత్రస్థాయిలో పర్యటించి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. ఎటువంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అన్నీ మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

నల్లగొండ బ్యూరో,అక్టోబర్17,(జనం సాక్షి)
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయన్ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.పలువురు జిల్లా అధికారులు, నల్గొండ ఇంచార్జ్ ఆర్డీవో శ్రీదేవి,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



# విధుల్లో నిర్లక్ష్యం.. చర్యలు ఏవి?

## బ్రతికి ఉన్న మనిషికి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేసింది

## వాస్తవం మా అవాస్తవం మా...

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శి పై చర్యలు ఏవి

జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేసి 23 రోజులైనా చర్యలు తీసుకోని అధికారులు

ఇంటి యాజమాన్య హక్కు పత్రాలు జారీ చేసే అధికారం కార్యదర్శి ఉందా లేదా

వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే విధులకు హాజరవుతుందని గ్రామస్తుల ఆరోపణ నిజమైన

కుదాబక్షపల్లి కార్యదర్శి పై చర్యలు తీసుకోవడం వెనక రాజకీయ కోణం దాగి ఉందా?

అధికారులు దర్యాప్తు చేసి నిజాలు నివేదిక ఇస్తారా లేదా

నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులతో ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు



**మర్రిగూడ, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)**
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కుదాబక్షపల్లి కార్యదర్శి పై చర్యలు ఏవి, మర్రిగూడ మండలంలోని కుదాబక్షపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి నక్క పార్వతి పై నల్లగొండ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు చేసి 23 రోజులైనా మండల అధికారులు నివేదిక సమర్పించక పోవడం వెనుక రాజకీయ కోణం దాగుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య వహిస్తూ గ్రామ సమస్యల పట్ల ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించు కోకుండా కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు.విధులకు రాకుండా వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే అది కూడా గ్రామంలో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 1:00 వరకు మాత్రమే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటలేదనేది ప్రధాన ఆరోపణ, గ్రామానికి చెందిన నకరికంటి యాదమ్మకు బ్రతికి ఉండగానే నిర్లక్ష్యంగా మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేశారని నిబంధనలకు విరుద్ధంగా తనకు అనుకూలంగా ఉన్నవారికి డబ్బులు తీసుకుని అక్రమంగా ఆస్తి యాజమాన్య హక్కు పత్రాలను జారీ చేసిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, అసలు గ్రామ కార్యదర్శి ఇంటి యాజమాన్య హక్కు పత్రాలు అధికారం ఉందా లేదా ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్న ప్రశ్న? గ్రామపంచాయతీ ఓటర్ జాబితా విషయంలో కూడా చాలా నిర్లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తుంది, మండల స్థాయి అధికారులు దగ్గరుండి ఓటర్ లిస్టులోని తప్పులు సరి చేసుకోవాల్సి వచ్చింది, గ్రామంలో కొంతమంది రాజకీయ నాయకులకు మాత్రమే అందుబాటులో ఉండి, వారు చెప్పిన విధంగానే పనిచేస్తుందని మొదటి ఆరోపణ ఓటర్ లిస్టు కూడా వారికి అనుకూలంగానే మొదట తయారుచేసిందని, గ్రామస్తులు ఫిర్యాదుతో మండల అధికారులు మళ్లీ సరి చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, కార్యదర్శి పై చర్యలు తీసుకోకపోవడం వెనక రాజకీయ కోణం దాగి ఉందని అందుకే ఆమెపై చర్యలు తీసుకోకుండా కార్యదర్శిని సమర్థిస్తున్నారని ఇలా చేస్తే ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని వెంటనే మండల అధికారులు దర్యాప్తు చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# జైళ్లలో కుల వివక్షను అంతమొందించేందుకు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలి

### ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి




యాదాద్రి భువనగిరిజిల్లా బ్యూరో అక్టోబర్ 17 (జనంసాక్షి)
జైళ్లలో కుల వివక్షను అంతమొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన భువనగిరి కోర్టు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పు, ప్రస్తుతం సమాజంలో కుల వివక్ష / అసహ్యాకరమైన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలకు ఊపిరినిచ్చే విధంగా ఉందని సుప్రీం కోర్టు పేర్కొందన్నారు.'గౌరవంగా జీవించే హక్కు ఖైదులో ఉన్నవారికి కూడా వర్తిస్తుంది' అని కోర్టు ప్రకటించిందని వివిధ జైలు పుస్తకాలు, జైళ్ల చట్టాలలో కుల పక్షపాతం, విభజనను అనుమతించే నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమైనవని అత్యున్నత న్యాయస్థానం గుర్తించిందన్నారు.
కుల వివక్ష, అంటరానితనం భావనల ఆధారంగా ఖైదీలకు పని కేటాయింపులు, గృహ ఏర్పాట్లు, ఆహార తయారీకి సంబంధించిన నిబంధనల ఉనికిని ఎత్తి చూపుతూ, వాటన్నింటినీ జైలు మాన్యువల్‌ల నుండి తొలగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించిందన్నారు.
ఈ ఆదేశాలు జారీ చేసి రెండు వారాలు కావస్తున్నప్పటికీ ఈ అంశంపై చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వాల వైపు నుంచి ఎటువంటి సంకేతాలు వెలువడలేదనిజైలు జీవితంలో కుల వివక్షను తొలగించేందుకు కోర్టు సూచించిన చర్యలను ప్రభుత్వాలు వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, సహాయ కార్యదర్శిలు సీసా శ్రీనివాస్, బోల్లపల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, ఎండి నేహాల్ పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

చిట్యాల అక్టోబర్ 17(జనం సాక్షి)బీ
చిట్యాల మండల ప్రజా పరిషత్ లో గురువారం నాడు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రమేష్ ఏపీవో శ్రీలత కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

**నేరేడుచర్ల,అక్టోబర్ 17 (జనంసాక్షి):**
నేరేడుచర్ల మండలంలో గురువారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నల్గొండ,వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ ప్రారంభించారు.అనంతరం బిసి గురుకుల పాఠశాల రామాపురం, బీసీ గురుకుల పాఠశాల గుడుగుంట్ల పాలెం, జడ్పీహెచ్ఎస్ చింతకుంట్ల, జడ్పిహెచ్ఎస్ మేడవరం, జడ్పిహెచ్ఎస్ సోమవరం, జడ్పీహెచ్ఎస్ దాచారం, జెడ్పిహెచ్ఎస్ పెంచికల్ దిన్నె, జడ్పిహెచ్ఎస్ దిర్శించర్ల, జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల లలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షుడు శ్రీనయ్య,ప్రధాన కార్యదర్శి బి.అక్కయ్య బాబు,జిల్లా మాజీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు, గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుడు ఎల్.శ్రీనివాసరావు, పరశురాం,ఎన్.నం॰సింహారావు, కె.వెంకటేశ్వరరావు, వై.కృష్ణయ్య,రషీద్ ఖాన్, వీరబాబు,జానయ్య, యాదగిరి,అన్నపూర్ణ,హసరన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్

కొండమల్లేపల్లి, అక్టోబర్ 17 ( జనంసాక్షి ) :
ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్యను అందించి పిల్లలకు బంగారు భవిష్యత్తును కల్పించాలని మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్ అన్నారు.మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లోపించడంతో నిర్వహణ ఇబ్బందులతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆరోపణలు ఉన్నాయన్నారు.మండల పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు వారి భోధన అభ్యసన సామర్థ్యాలు పెంపొందేలా కృషి చేయాలన్నారు.మధ్యాహ్న భోజనం సక్రమంగా నిర్వహణ చేసేలా పాఠశాలల ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విధుల పట్ల సమయభావనతోపాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు విద్యార్థుల భవిష్యత్ ఎదుగుదలకి విద్య చాల ముఖ్యం కావున చదువుకునే విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు బోధన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సూచించారు.గ్రామీణ విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలపై అవగాహన కల్పించాలన్నారు.

# పోలీస్ కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్

## భద్రత ప్రమాద బీమా చెక్ అందజేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా అర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ సైదులు మరణించారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైదులు కుటుంబ సభ్యులకు పోలీస్ భద్రత స్కీమ్ ద్వారా రూ.8 లక్షల చెక్ ను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు.భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని అన్నారు.జిల్లా హెూంగార్డ్స్ విభాగం నందు పని చేస్తున్న శ్రీనివాస్, గౌస్ పాషా, సక్రు నాయక్ లు ఇటీవల మరణించారు.వారి కుటుంబ సభ్యులకు హెూంగార్డ్స్ కుటుంబాల సంక్షేమంలో భాగంగా ఆర్థిక చేయూతగా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ నగదు చెక్ లను అందించారు.మరణించిన హెూంగార్డ్ కుటుంబాల సంక్షేమంలో భాగంగా హెూంగార్డ్ సంక్షేమ నిధి నుండి ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగిందన్నారు.సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి నరసింహా చారి, ఏఓ మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్ఐలు నారాయణ రాజు, నరసింహ,ఆర్ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు.

# జీవనజ్యోతి పాలసీలను వినియోగించుకోవాలి

## ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నవీన్ కుమార్

పెన్ పహాడ్ అక్టోబర్ 17 (జనం సాక్షి) :
ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి పాలసీలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చీదెళ్ల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామ పంచాయతీ వద్ద ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, జీవనజ్యోతి బీమాయోజన వలన కలిగే ఇన్సూరెన్స్ ఉపయోగాల గురించి బ్యాంకు ఖాతాదారులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ, భారతీయ స్టేట్ బ్యాంక్ లో జీరో అకౌంట్ ఉన్న ప్రతిఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఒక సంవత్సరానికి 436 రూపాయలు, జీవనజ్యోతి పాలసీకి 20 రూపాయల చొప్పున చెల్లిస్తే పాలసీదారుడు ఆకస్మికంగా మరణించినచో నామిని కుటుంబ సభ్యులకు ప్రతిపాలసీకి రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కస్టమర్ సర్వీస్ ప్రొవైడర్స్ బాలకృష్ణ, తాడూరి లింగయ్య, ఎఫ్ఓసి, టి యశోద, వేల్పుల నరేష్, వాస కృష్ణ, పాలసీదారులు కొప్పోజు వెంకటేశ్వర్లు,కాంపెల్లి తిరపారెడ్డి, షేక్ సైదులు, తాడూరి రాములు, బెల్లంకొండ రాములు, వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....




# ఆర్ పి లకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి..

## -సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17(జనం సాక్షి):
ఆర్పీలకు పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు డిమాండ్ చేశారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి లో ఆర్ పి సమావేశం ఏర్పాటు చేశారు. రామసాని వసంత అధ్యక్షత నిర్వహించగా సమావేశానికి మంచాల మధు హాజరై మాట్లాడుతూ ఆర్పీలతో అనేక పనులు చేయించుకుంటూ కనీసం ఆరు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్పీలకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని, అదేవిధంగా కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆర్పీలకు తక్కువ వేతనం ఇస్తున్నారని నేడు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటడం తో వచ్చే వేతనం సరిపోనీ స్థితి లో ఉన్న అప్పుచేసి కుటుంబాన్ని పోషించవలసి వస్తుందని అనేక ఇబ్బందులు ఉన్నా తక్కువ వేతనంతో పనిచేస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఆర్పీలను గుర్తించి కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని అదేవిధంగా ఆదివారం పండుగ సెలవులను ఇవ్వాలని, ఆర్పీలకు సమయం అనేది లేకుండా 24 గంటలలో ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు వారితో పని చేయించుకుంటున్నారని వీరికి పని సమయం అనేది నిర్ణయించకుండా ఏ సమయంలో ఫోన్ చేసి, ఏ పని చెప్తారో తెలియని పరిస్థితిలో ఆర్పీలు ఉన్నారని వీరికి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి కనీస వేతనం అమలు చేసి ఐడి కార్డులను ఇచ్చి ప్రభుత్వ



ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఆర్పీలుగా ఉన్న వీరిని మున్సిపల్ కేంద్రంలో అనేక కార్యక్రమాలలో వీరి సేవలను ఉపయోగిస్తున్నారని కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన వీరికి మాత్రం ప్రాణ రక్షణ లేకుండా కనీసం ఉద్యోగ భద్రత లేకుండా లేకుండా కుటుంబాలను పక్కనపెట్టి మరి కరోనా సమయంలో పనిచేసిన ఆర్పికులకు కనీస వేతలం ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారి కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత ఆరోగ్య భీమా సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వ సెలవులను వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, అనురాధ, పద్మజ, చంద్రిక, చంద్రకళ, సుజాత, సురేఖ, సంతోష, రమ్య, తదితరులు పాల్గొన్నారు.



### వాహనాల వేలంపాట ద్వారా ఎక్సైజ్ శాఖకు 3 లక్షల 81 వేల 730 రూపాయల ఆదాయం..

తుంగతుర్తి అక్టోబర్ 17 (జనంసాక్షి)
వాహనాల వేలం పాట ద్వారా ఎక్సైజ్ శాఖకు 3 లక్షల 81 వేల 730 రూపాయల ఆదాయం వచ్చినట్లు తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ ఎ.రజిత అన్నారు.తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వివిధ నేరాల్లో పట్టుకున్న 24 వాహనాలకు గురువారం జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు.ఈ వేలంపాటలో 24 వాహనాలకు గాను 20 వాహనాలను వేలంపాటలో పలువురు దక్కించుకోగా,నాలుగు వాహనాలు మిగిలినట్లు తెలిపారు. వాహనాల వేలంపాటలో పాల్గొనేందుకు ధరావతు సొమ్ముతో పెద్ద ఎత్తున పాటదారులు తరలివచ్చారని,దీంతో వాహనాలను కైవసం చేసుకునేందుకు పాటదారులు పోటీపడ్డట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుండి సిఐ మల్లయ్య తుంగతుర్తి ఎక్సైజ్ ఎస్సైలు మూర్తి ,జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### సిమెంట్ పరిశ్రమ కు అనుమతులు ఇవ్వొద్దని వినతి

రామన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):
మండల కేంద్రంలో హాని కలిగించే కాలుష్య భరితమైన ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ధర్మ సమాజ్ పార్టీ నిరసన తెలుపుతూ ఆ కంపెనీని రద్దు చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ వలన ఏర్పడే విష వాయువుల వలన గాలి, నీరు, భూమి కాలుష్యం ఏర్పడుతుందని, వాటి ద్వారా ప్రజలకు శ్వాసకోశ,అంగవైకల్యం, వివిధ రకాల రోగాల బారిన పడతారని, వ్యవసాయానికి సంబంధించి పంటల దిగుబడి తగ్గుదల ఏర్పడే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ధ్వని కాలుష్యం వలన చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో, పట్టణ కేంద్రంలో ఉన్న పాఠశాలలకు మరియు హాస్పటల్ కి చాలా ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంటుందని అంబుజా సిమెంట్ పరిశ్రమ రామన్నపేటలో ఏర్పాటు చేయకుండా ధర్మ సమాజ్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది. 23 తేదీన ప్రజాభిప్రాయ సేకరణకు అధిక సంఖ్యలో పాల్గొని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ మండల అధ్యక్షుడు బందెల అశోక్, గోవర్ధన్, మల్లేష్, నరేందర్, రవి, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కామినేని ఆస్పత్రిలో ప్రపంచ ట్రామాడే నిర్వహణ

చిట్యాల అక్టోబర్ 17(జనం సాక్షి)
నార్కట్ పల్లి మండలం కామినేని ఆసుపత్రిలో గురువారము ప్రపంచ ట్రామాడే సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ కన్జర్వేటివ్ డెంటిస్ట్ విభాగం ఆధ్వర్యంలో దంతాలపై గాయాలు వాటి చికిత్స విధానాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దంతాలకు సంబంధించిన గాయాల గురించి వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు వివిధ రకాల తంతాలకు చికిత్స విధానాల గురించి రోగులకు అర్థమయ్యే విధంగా దృశ్య రూప కావ్యం లో విద్యార్థులు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహేష్ యూజీ కోఆర్డినేటర్ డాక్టర్ అనురేఖ డాక్టర్ రాజాబాబు డాక్టర్ జయప్రద రెడ్డి డాక్టర్ జయ నాగేంద్ర కృష్ణ డాక్టర్ రజిని డాక్టర్ ఇమ్రాన్ డాక్టర్ సాయి కృష్ణ డాక్టర్ పవన్ పీజీ యూజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

